

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 26 డిసెంబర్ 2024 పేజీలు : 04


# దేశానికే ఆదర్శంగా వైఎస్.జగన్ విద్యుత్ ఒప్పందాలు

- కూటమి పాలనలో ప్రజలపై రూ15వేల కోట్ల విద్యుత్ పెనుభారం.
- 27న జరిగే ఆందోళనలను జయప్రదం చేయండి - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ సంస్కరణల కోసం చేపట్టిన ఒప్పందాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన వైసీపీ నేతలతో కలిసి 27న నిర్వహించనున్న విద్యుత్ పోరుబాట కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఆరు నెలల పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలపై భారం లేకుండా విద్యుత్ ఒప్పందాలను చేసుకుని గృహ అవసరాలతోపాటు రైతులకు నిరంతరం విద్యుత్‌ను అందించారన్నారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే రూ.15వేల కోట్లను ప్రజలపై భారాన్ని మోపారన్నారు. ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలంటూ వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో 27న నిర్వహించే ర్యాలీలో ట్రాన్స్‌కో ఏఈకి అందించే వినతిపత్రం కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు మండల కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్ చార్జీల పెనుభారం

- 27న జరిగే వైసీపీ ఆందోళనలో భాగస్వామ్యం కండి - మేయర్ వసీం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం, వైసీపీ నేతలు

**అనంతపురం సిటీ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై విద్యుత్ పెనుభారాన్ని మోపారని, నగర మేయర్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలు పెంచబోము అంటూ హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే రూ.15వేల కోట్లు ఆరు నెలల కాలంలోనే ప్రజలపై భారం మోపారని విమర్శించారు. గతంలో ప్రతిపక్ష నేత హోదాలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల క ష్టాలను చూసి అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న హామీలను అధికారం చేపట్టిన మరుసటిరోజు నుంచే అమలు చేసి ప్రజల మన్ననలను చూరగొన్నార న్నారు. అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా పింఛన్లు మినహా ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తారని ప్రజలంతాఎదురు చూస్తున్నారని, హామీలను ప్రశ్నిస్తే దౌర్జన్యాలు, కక్ష సాధింపులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కూటమి నేతల అక్రమ కేసులకు ఎవరూ భయపడరని, మొన్నటి వైసీపీ రైతు ర్యాలీ విజయవంతమే ఇందుకు నిదర్శనమన్నారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడుకి మొదటి నుంచి ఎన్నికల హామీలను టిష్యూ పేపర్‌లా వాడుకోవడం అలవాటుగా మారిందని అందులో భాగంగానే సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీలపై ప్రశ్నిస్తే ఆర్థిక పరిస్థితి బాగోలేదని, చంద్రబాబునాయుడు చెబుతున్నారని, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీల పేరిట కాలయాపన చేస్తూ మహిళలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. గత వైసీపీ పాలనకు ప్రస్తుత కూటమి పాలనకు తేడాను ప్రజలే గుర్తించాలని ఆయన గుర్తించారు. వైసీపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో విద్యుత్ చార్జీలపై 27న పాతూరు బ్రహ్మంగారి గుడి నుంచి పవర్ ఆఫీసు వరకు జరిగే ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెమీద నరసింహులు, కార్పొరేటర్లు సోని రమణ, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఇషాక్, రహంతుల్లా, నాయకులు చింతకుంట మధు, కిషోర్, దాదాఖలందర్, రియాజ్, ఏ1 రఫి, షేక్ జావిద్, షేక్షావలి, గఫూర్, హుస్సేన్ పీరా, అన్సార్, ఖాదర్, మహిళా నేతలు భారతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ వాంగ్మూలం..రెండు ప్రాణాలకు చేటు..!

- చిలికి చిలికి గాలివానలా మారుతున్న భూ వివాదం
- అక్రమ కేసులు బనాయించడం వల్లే వెంకటరెడ్డి మృతి అంటూ ఆరోపణలు
- రోడ్డుపై శవంతో ధర్నా..తమపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- అసలు నిందితులను అరెస్ట్ చేయాలి
- రంగంలోకి దిగిన ఇద్దరు డిఎస్‌పిలు, నలుగురు సిఐలు, ఐదుగురు ఎస్‌ఐలు, ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు
- అసలైన వాళ్లను వదిలేసి మమ్ములను వేధిస్తున్నారంటూ రోడ్డుపై బైటాయింపు
- చట్టం ఎవరికి చుట్టం కాదు..ఫిర్యాదు ఇవ్వండి నేరస్తులను శిక్షిస్తాం - డిఎస్‌పి



నడిరోడ్డుపై శవంతో ధర్నా చేస్తున్న దృశ్యం



డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**గోరంట్ల, డిసెంబర్ 25 పభాతవార్త**

గోరంట్ల మండలం మల్లాపల్లిలో ఇటీవల చోటు చేసుకున్న భూ వివాదం రోజుల వ్యవధిలోనే రెండు ప్రాణాలను బలి తీసుకున్న సంఘటన చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ వీడియో ద్వారా మరణ వాంగ్మూలం ఇచ్చి ఆత్మహత్య చేసుకున్న టిడిపి నేత శ్రీధర్ ఆరోపించిన వ్యక్తులపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. అయితే కేసులో నమోదైన పేర్లలోని వ్యక్తులు ఆందోళన చెందుతూ గ్రామం నుండి పరారై అందులోని ఒకనవ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందడం, ఈ సంఘటనలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కుతోంది. అయితే పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయంతో వెంకటరెడ్డి కొంతకాలంగా పరారీలో వుండడం కర్ణాటక ప్రాంతంలో మృతి చెందడం వివాదానికి దారి తీసింది. ఈ కేసులో కొంత మంది పాత్ర వున్నప్పటికి వారిని కాకుండా



ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసులు

మాలాంటి అమాయకులను బలి చేస్తున్నారని బాధితులు పోలీసుల ముందు గగ్గోలు పెట్టుకున్నారు. తమకు తమ కుటుంబానికి అవసరం లేని అక్రమ కేసులు బనాయించడం వల్లే వెంకటరెడ్డి మృతి చెందాడని ఆగ్రహించిన మృతుని కుటుంబసభ్యులు బంధువులు బుధవారం గోరంట్ల - హిందూపురం రహదారిలోని చాంద్‌బాష ఫంక్షన్‌హాల్ ఎదుట రోడ్డుపై శవాన్ని వుంచి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు డీలర్ శ్రీధర్ ఇటీవల తన వీడియోలో ఇద్దరు వ్యక్తులపై వాంగ్మూలం ఇచ్చి తన చావుకు కారణం వెంకటరెడ్డి, మొహమ్మద్ అని వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడన్నారు. అయితే పోలీసులు కేసులో వారిని తప్పించి అన్యాయంగా అనవసరంగా తమ తండ్రి వెంకటరెడ్డిపై అక్రమ కేసు పెట్టారని దీంతో పోలీసులు వేధిస్తుండడంతో తలదాచుకున్నాడన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంతవరకు ఇక్కడే వుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న పెనుకొండ డిఎస్‌పి వెంకటేశ్వర్లు, ధర్మవరం డిఎస్‌పి శ్రీనివాసులు, మడకశిర సిఐ రాగిరి రాఘవయ్య, పుట్టపర్తి అర్బన్ సిఐ సునీత, పెనుకొండ సిఐ రాఘవన్, గోరంట్ల సిఐ బోయ శేఖర్‌లతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు భూ వివాదంలో ఉన్న వారిని వదిలిపెట్టి సంబంధం లేని వారిని కేసులో ఇరికించారని గుండెపోటు వల్లే మృతి చెందాడన్నారు. తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతి చెందిన డీలర్ శ్రీధర్ వాంగ్మూలంలో ఇచ్చిన మాదిరిగా వారిని అరెస్ట్ చేసి తమపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాదాపు గంటకుపైగా రోడ్డుపై శవంతో ధర్నా నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు వాహనాలను రోడ్డు మళ్లించారు. అనంతరం తమకు వ్రాతపూర్వకంగా వినతిపత్రం అందచేస్తే కేసు నమోదు చేస్తామని 12 రోజులు అవుతున్నా మీరు ఎందుకు ఫిర్యాదు ఇవ్వలేదని బాధితులను పోలీసులు ప్రశ్నించారు. ఈ విషయంపై డిఎస్‌పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం మాదిరిగా కేసు నమోదు చేసి విచారణ చేపడతామని అయితే వెంకటరెడ్డిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మొదట భూమి వారిదేనని దాని మేరకు కేసు నమోదు చేశామని పోలీసుస్టేషన్‌కు వచ్చి వివరాలు ఇవ్వాల్సి వుండగా పరారవ్వడం జరిగిందన్నారు. కర్ణాటక ప్రాంతంలోని నడింపల్లిలో మృతి చెందిన వెంకటరెడ్డి వాకింగ్‌కు వెళుతూ కాలు జారి కిందపడడంతో మృతి చెందడం జరిగిందన్నారు. ఈ విషయంపై గౌరిబిదనూరు రూరల్‌పోలీసుస్టేషన్‌లో కూడా కేసు నమోదు కావడంతో పాటు పోస్టుమార్టం కూడా జరిగిందన్నారు. ఈ కేసు విషయంలో నిందితులను చట్టం మేరకు అరెస్ట్ చేస్తామని ఏ సమాచారం వున్న పోలీసులకు తెలియచేయాల్సిన అవసరం వుందన్నారు. అయితే మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో శవాన్ని తొలగించి ఆందోళనను విరమించారు. ఎస్ఐ సి.బాబు, పెనుకొండ ఎస్ఐ రమేష్‌బాబు, తదితరులు వున్నారు.

# చండీగడ్ విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటాలకు జేజేలు

- అనంతలో సంఘీభావం ప్రకటించి నిరసన




నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు తదితరులు

**అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలో టవర్‌క్లాక్ వద్ద గాంధీ విగ్రహం ఎదుట బుధవారం సిఐటియు కార్యకర్తలు విద్యుత్ ప్రవేటీకరణ ఛండీ గడ్ విద్యుత్ ఉద్యోగుల ఆందోళనకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక, వినాశకర విధానాలను అవలంభిస్తున్నది. విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి ప్రత్యక్షంగా ప్రజలు బలిపూసలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. చండీగడ్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్లను గంప గుత్తగా ఔట్‌సోర్స్ చేయ్యమని ఆదేశాలు జారీ అయ్యాయని గుర్తు చేశారు. పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకుని, అధిక ధరలకు విద్యుత్ అమ్మజూపుతున్న అదానీపై లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నది తెలిసిందే. అయిన ప్పటికీ స్మార్ట్ మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులూ అదానీకే కట్టబెట్టారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం చేస్తున్నారు. ఛండీఘడ్ విద్యుత్ కార్మికులు, ఉత్తర ప్రదేశ్ విద్యుత్ రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. దేశ వ్యాప్తంగా సిఐటియు ఈ పోరుబాటలను బలపరుస్తున్నది. దేశ వ్యాప్త సంఘీభావం ప్రకటిస్తు ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, నగర అధ్యక్ష, కార్యదర్శిలు ముత్తుజా, వెంకట్‌నారాయణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మధు, సిఐటియు నాయకులు మన్నిల రామాంజినేయులు, లతీఫ్, బండారి ఎర్రి స్వామి, బిహెచ్ రాయుడు, ఆజం బాషా, నాగరాజు, రామాంజినేయులు, శివ, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప

- 26 మందితో నూతన జిల్లా కమిటీ
- కలిసి వచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలు చేయాలని నిర్ణయం





సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప , సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు వీరే

**అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. ఎన్నో ఏళ్లుగా సిపిఎం పార్టీలోనూ, అనుబంధ సంఘాల్లోనూ చేసిన ఉద్యమాల ఫలితంగా ఓ.నల్లప్ప సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. 26 మందితో సిపిఎం జిల్లా కమిటీ ఎంపికైంది. వడ్డిపల్లి నల్లప్ప (ఓ.నల్లప్ప) స్వగ్రామం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ నగర్. తిరుపతిలోని ఎస్‌వి యూనివర్సిటీలో ఎంకాం చదివారు. 1992లో అక్షరాస్యత ఉద్యమంలో సాధారణ కార్యకర్తగా ఓ.నల్లప్ప పనిచేశారు. 1996లో పాత్రికేయునిగా పని చేసి, 1997లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎంపికయ్యారు. 1999లో శింగనమల శాసనసభకు పోటీచేశారు. సిపిఎం కేంద్ర కార్యాలయంలో పని చేశారు. 2002 నుంచి 2015 వరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేశారు. 2015 నుంచి ఇప్పటి వరకు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2021 కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంపికయ్యారు. 1997 నుంచి జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారు. 1997 నుంచి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, 2008 నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ఉన్నారు. గత రెండు రోజుల పాటు అనంతపురం జిల్లాలో జరిగిన సిపిఎం జిల్లా మహా సభల్లో జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. నల్లప్ప ఎంపిక పట్ల సిపిఎం సానుభూతి పరులు, ఆ పార్టీ శ్రేణులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగిన జిల్లా 14వ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 215 మంది ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలు చర్చించారు. ఈ మహా సభలకు పరిశీలకులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బోయ వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈమహాసభల్లో 11 తీర్మాణాలుచేశారు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, పంట కాలువల నిర్మాణం, చెరువులు, కుంటల మరమ్మత్తులు చేపట్టాలి తదితర సమస్యలపై తీర్మాణాలు చేశారు. జిల్లాఅభివృద్ధికి బడ్జెట్‌లో ప్రతియేడాది 5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేయడంతో, స్వతంత్ర్యంగాఆందోళన చేయడంతోపాటు కలిసివచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలు చేపట్టాలని మహా సభలో తీర్మాణం చేశారు. ఈ మహాసభలో సీపీఎం అనంతపురం జిల్లా కమిటీ 26మందితో నూతన కమిటీని ఎన్నుకుంది. 9 మంది జిల్లా కార్యవర్గాన్ని మహా సభ ఎన్నుకుంది. సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా వి.రాంభూపాల్, ఎస్.నాగేంద్రకుమార్, ఎ.బాలరంగయ్య, వి.సావిత్రి, జి.శ్రీనివాసులు, వి.రామిరెడ్డి, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.కృష్ణమూర్తిలు ఎంపికయ్యారు. అదే విధంగా జిల్లా కమిటీ సభ్యులుగా నాయుడు, ఎం.నాగముని, పి.రామాంజినేయులు, తరిమెల నాగరాజు, వై.వెంకటనారాయణ, వి.నిర్మల, అచ్యుత్‌ప్రసాద్, వి.మల్లికార్జున, భాస్కర్, జగన్‌మోహన్‌రెడ్డి, ఎం.మారుతిప్రసాద్, ముత్తజ, ఓతూరు పరమేష్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, కెఎస్‌ఎల్‌లు ఎంపికయ్యారు.

# యేసు క్రీస్తు జననం శాంతికి సంకేతం ప్రేమ,కరుణకు ప్రతీక యేసు ప్రభు

## క్రీస్మస్ వేడుకలలో పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు

అనంతపురం రూరల్,డిసెంబర్ 25 ప్రభాతవార్త:

యేసు క్రీస్తు జననం శాంతికి సంకేతం ప్రేమ,కరుణకు ప్రతీక యేసు ప్రభు వేన్నాని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు .బుధవారం అనంత రూరల్ మండల వ్యాప్త ంగా క్రీస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంత రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి పంచాయితీలో గల యేసు కృపా మందిరంలో పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు చర్చిలో సువార్తను ప్రజలకు వివరిస్తు యేసు క్రీస్తు జీవిత చరిత్రను తెలియాజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక అన్నారు. అదే విధంగా యేసు క్రీస్తు లోక రక్షకుడుగా ఉంటు సమాజంలోని పాపు లను రక్షించు దేవుడు యేసు క్రీస్తునేన్నారు. యేసు ప్రభువును ప్రపంచ వ్యాప్తంగా దేవుడుగా పూజించడం జరుగుతుందని వారు తెలిపారు. యేసు క్రీస్తును నమ్ము కున్న ప్రజల వెంట ఉంటు వారి కష్టలను తొలగించి సుఖ సంతోష మార్గాన నడిపించడం జరుగుతుంద న్నారు. కావున యేసు ప్రభువును నమ్ముకున్న వారు సంతోషమంగా జీవించ డం జరుగుతుందన్నారు.పంచాయితీ కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ క్రీస్మస్ అందరికి ఆనందాలను తేవాలని వారు ఆకాంక్షంచారు.అనంతరం వారు కేక్ కట్ చేసి చిన్నారులు ఆటపాటలతో అలరించిన వారికి బహుమ తులు, అలాగే పేద వృద్దులకు దుస్తులు అందజేశారు. అనంతరం దైవసేవకుల కు,ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్ కుమార్, ఆర్.లినడబోరా, అసోసియేషన్ సభ్యులు జాషువా జహగీంర్, రూఎస్‌కుమార్,తో పాటు చర్చిల పాస్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పంచాయితీ కార్మికులకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్ నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.



క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

# సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

## సిండికేట్‌నగర్‌లో సభ్యత నమోదు చేయిస్తున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, డిసెంబర్25ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం లోని ప్రతి నాయకుడు,కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాని బాధ్యతగా తీసుకుని పార్టీ సభ్యత్వంను చేయించాలని రాచాన పల్లి గ్రామ పంచాయితీ సిండికేట్‌నగర్ టిడిపి నాయ కులు అల్లీఫిరా ,కుళ్లాయిబాబు తెలిపారు. టిడిపి పార్టీ సభ్య త్వ నమోదులో భాగంగా వారు తమ తన కుటుంబ సభ్యులను,గ్రామంలోని మరి కొన్ని కుటుంబాలతోను పార్టీ సభ్యత్వంను నమోదు చేయించి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఉంటేనే మన అందరం ఉన్నామని ఆ విషయాని ప్రతి నాయకుడు,కార్యకర్త గుర్తు చేసుకుని బాధ్యతతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించి ప్రతి ఒక్కరూతో సభ్యత్వంను చేయించాలన్నారు.



పార్టీ సభ్యత్వ నమోదు కోసం ఓటర్ లీస్టు పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# సూక్ష్మ పోషక ఆహారంపై ప్రజలకు అవగాహన

అనంతపురం రూరల్, డిసెంబర్ 25ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల ంలోని ప్రజలకు సూక్ష్మ పోషక ఆహారంపై ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్ట్ లో భాగాంగ ఐటిసి వారి సహకారంతో బుధవారం అనంత రూరల్ మండలం తాటీచెర్ల,సిండికేట్ నగర్, రాచానపల్లి, కొడిమి గ్రామ ప్రజలకు అయోడిన్ లోపం వలన కలిగే అనారోగ్య సమస్యలపైన,అదే విధంగా సూక్ష్మ పోషక ఆహారంపై కళాజాతర రూపంలో పేస్ కళా జాతర బృందం తరిమెల రాజు, తిప్పయ్యస్వామి, బాలు,నిర్మల,సరోజ,ఐజిడి స్టాప్ సుదర్శన్‌రెడ్డి, మహమ్మద్ రహీనా,పోతు లయ్య,రమణమ్మ నిర్వహిం చారు.ఈ సందర్బంగా ఐజిడి జిల్లా కో ఆర్డినేటర్ దరగయ్య మాట్లాడుతూ అనంత జిల్లా వ్యాప్తంగా 40 గ్రామాల్లో అయోడిన్ వాకపోవడం వలన కలిగే ఆనారోగ్య సమస్యలపై గత కొన్ని రోజులుగా ప్రజలకు కళా జాతర ద్వార అవగాహన కల్పించడం జరుగుతుందని అందులో భాగాంగ అనంత రూరల్ మండలం తాటీచెర్ల, సిండికేట్ నగర్,రాచానపల్లి,కొడిమి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి అయోడిన్ గురించి తెలియజేయడం జరిగిందన్నారు.



సూక్ష్మ పోషక ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

# మనుస్మృతిలను దహనం చేసిన కుల సంఘాల నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 25ప్రభాతవార్త:

దేశంలో 1927 డిసెంబర్25న మనుస్మృతి దహన కొనసాగించడం జరిగిం దని ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ,జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ల నాయ కులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహ సమీపంలో వారు మనుస్మృ తిలను దహన కార్యక్రమం నిర్వహించి వాటిని దహనం చేశారు.ఈ కార్యక్రమ ంలో సుగామంచి శ్రీనివాసులు ,హరి, రాము,నరేష్, ఓబుళరాజు, చందు, శరణ్,రమేష్, హరికుమార్, జయరామ్ ,రామకృష్ణ, విజయనగర లా కాలేజీ,తమిళనాడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ సభ్యత్వ నమోదు కోసం ఓటర్ లీస్టు పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 25, ప్రభాతవార్త : భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను బిజేపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి ఎంతో క్రమశిక్షణతో కలిగిన వ్యక్తి అన్నారు. జనసంఘ పార్టీ అధ్యక్షుడిగా, భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేశారన్నారు. దేశ అభివృద్ధికి, ప్రజలకు విశేష సేవలు అందించిన ందుకుగాను భారతప్రభుత్వం వాజ్‌పేయికి 2015లో భారతరతన్న బిరుదును ప్రధానం చేసిందని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హరిక్రిష్ణ, యువమోర్చా జిల్లా నాయకులు నరేష్‌బాబు, నాయకులు వెంకటరమణప్ప, నాగప్ప, వెంకటేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న బిజేపి నాయకులు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుంకులమ్మ పాలెంలోని ఆర్‌సిఎం, సిఎస్ఐ చర్చిలు, నందలపాడులోని సిఎస్ఐ టౌన్‌చర్చితో పాటు పలు ప్రార్థనామందిరాల్లో పండుగను సంతోషంగా చేసుకున్నారు. పండుగలో భాగంగా క్రిస్మస్‌పండుగ విశిష్టత గురించి చర్చిల ఫాదర్లు సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంగళవారం అర్ధరాత్రి క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్లు మాట్లాడుతూ క్రీస్తుజన్మించడం వల్ల నూతన శకం ఆరంభమైందన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించి ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన, నడవడికతో మెలగాలన్నారు. క్రిస్మస్ అంటే ప్రేమను పంచడమన్నారు. పేదవారు, వృద్ధులు, అణగారిన వారితో ప్రేమను పంచిన పుడే క్రిస్మస్‌కు సార్థకత చేకూరుతుందన్నారు. మానవ సేవయే మాధవ సేవగా ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని ఏసుక్రీస్తు బోధించారని, ఈ లోకంలో ఎదుటి వ్యక్తులకు సాయపడుతూ, సక్రమమార్గంలో నడుచుకోవాలని వారు బోధించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఫాదర్

# హత్య కేసులో నిందితులు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సిఐ శివగంగాధర్ రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి సమీపంలో చిన్నమంటి వంశీ హత్య కేసులో నిందితులైన చాపగాళ్ల పెద్దిరాజు, చాపగాళ్ల రంగనాయకులు, చాపగాళ్ల రవికాంత్ అలియాస్ రవి, నరసయ్యగారి వెంకటేష్‌లను ఆటోనగర్ సమీపంలో అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక రూరల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రావివెంకటాంపల్లి గ్రామానికి చెందిన పెద్దిరాజు, రంగనాయకులు వెళ్లే ఐచర్ వాహనానికి అదే గ్రామానికి చెందిన చిన్నమంటి వంశీ క్లీనర్‌గా వెళ్లేవాడని, క్లీనర్‌గా వెళ్లేటప్పుడు డబ్బులు ఇవ్వనందున మృతుడు చిన్నమంటి వంశీ పెద్దిరాజు, రంగనాయకులుతో గొడవపడి వారిని కొట్టినాడని ఈ విషయం మనుసులో పెట్టుకుని పెద్దిరాజు, రంగనాయకులు, పెద్దిరాజు చిన్నాన్న చాపగాళ్లు నాగరాజు పెద్దకుమారుడు రవికాంత్ అలియాస్ రవి, పెద్దిరాజు అక్క సాలమ్మ కుమారుడు వెంకటేష్ నలుగురు కలిసి పెద్దిరాజుకు సపోర్ట్‌గా వచ్చారని ఈ విషయంలో మృతుడు వంశీ మనసులో పెట్టుకుని రైల్వే బ్రిడ్జి వద్ద సంఘటన జరిగిన రెండు వారాలు తరువాత రవికాంత్‌ను తమ మనుషులుతో కొట్టించి మీరు నన్ను ఏమి చేసుకోలేరు అని గ్రామంలో అనేవాడని ఈ విషయంలో పై నలుగురు వంశీపై కక్ష పెంచుకుని రావివెంకటాంపల్లి గ్రామానికి ఊరి బయట గల అగ్రికల్చర్ కళాశాలకు వెళ్లే దారిలో కంపచెట్ల కింద మద్యం సేవిస్తుండగా పెద్దిరాజు వంశీ రెండు చేతులు పట్టుకోగా రంగనాయకులు రెండు కాళ్లు పట్టుకోగా రవికాంత్ అలియాస్ రవి తన వద్ద వున్న కత్తితో వంశీ వీపు ఎడమవైపు పొడవగా వెంకటేష్ అక్కడే వున్న గుండురాయి తీసుకుని వంశీ తలపై కొట్టగా తల పగిలి రక్తం కారుతూ వంశీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈ కేసులో పై నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కత్తి, గుండురాయి, మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా మొక్కల పంపిణీ

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవా

క్రిస్మస్ పండుగను పురస్కరి ంచు కొని అనంతపురం రూరల్ మండలం పాపంపేట విలేజ్ నందు ఉన్న బెతస్థ ప్రార్థన మందిరంలో తల్లి పేరు మీద మొక్క నాటు దాం (ఏక్ పెడ్ మాకీ నామ్) కార్యక్ర మంలో భాగంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చర్చ్ ఫాదర్ బి. మోసెస్ పాల్ పాల్గొని చర్చికి వచ్చిన భక్తులకు మొక్క లను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాటిని చెట్లగా ఎదగడానికి ఎంతో కృషి చేయాలని ఇలా చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి పరిరక్షణ వారిమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కే .మహేంద్ర , జి ప్రసల్లా , లావణ్య ,జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని జి .నందిత, సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ అధినేత సురేష్ తదితరులు పాల్గొన్నారు



మొక్కలు పంచుతున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

# యేసు జననం లోకానికి శుభదినం

## - ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 25 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బుదవారం భక్తిశ్రద్దలతో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని గాంధీనగర్‌లోని అగాపేచర్చి, ఇంది రమ్మకాలనిలో పాలు,తేనె మందిరం, చేపల కాలనిలో యేసురా జ్యం ,హైస్కూల్ సమీపంలో ఎల్షద్దాయ్ ఆరాధన మంది రాలలో క్రిస్మస్ వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. ఎల్షద్దాయ్ సంఘ కాపరి బి. యమ్ రెవరెండ్ ప్రతాప్‌కుమార్ క్రీస్తు పుట్టుక ఆవశ్యకతను తెలియజేస్తూ, సాటి మనిషిపై ప్రేమ,కరుణ,దయ కలిగి ఉండాల న్నారు. ప్రత్యేక అతిథి దైవ సందేశకులు గుత్తి నుండి వచ్చిన విక్రమ్‌ంావు ప్రస్తుత సమాజంలో మానవుడు అన్నిరంగాల్లో సాంకేతిక వైపు ముందుకు దూసుకె ళ్లున్నాడు తోటి వారిని గౌరవించడంలో సత్యాన్ని తెలుసుకోవడంలో మోక్షమా ర్గంలో వెనక డుగులో ఉన్నాడన్నారు .దొంగతనాలు, హత్యలు, హత్యాచా రాలు, ఆస్థి తగా దాలు,మట్కా,జూదం తదితర చెడు వ్యసనాలు దైవ భీతి లేకపోవడం వల్లే జరుగుచున్నాయన్నారు.ఎవరైయితే తమ పాపా లను దైవం ఎదుట ఒప్పుకొని పశ్చాతాపం కొరకు దేవున్ని వేడుకు ంటారో వారికి దైవం సన్మార్గంలో నడిపిస్తాడని కొనియాడారు.సమస్త మానవాళికి క్రీస్తు శాంతిని చేకూరాలన్నారు.అనంతరం కేక్ కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరందాదాపు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.సన్నీ కొరియోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన సండే స్కూల్ పిల్లల ఆటపాటలు నాటికలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్ర మంలో ఏస్ఐ శేషగిరి,జమిందారు నవీన్,బాషా ,పి.సి చంద్రశేఖర్, అజయ్, ఆర్డిటీ భాస్కర్,రమేష్,కుమార్‌స్వామి,ఫిలిప్స్ తదితర సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న రెవరెండ్ ప్రతాప్‌కుమార్

# అధికారులు అనుమతి ఇస్తే సొంత నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధం - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

దేవాదాయశాఖ అధికారులు అనుమతి ఇస్తే సొంత నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా వున్నామని తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా ఆలయంలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు గావించారు. అనంతరం ఆలయం సమీపంలో శిథిలావస్థలో వున్న కళ్యాణమండపానికి చేపడుతున్న మరమ్మతుపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ శివుని ఆశీస్సులతో సెంట్రల్ ఆర్కియాలజీ శాఖ సహకారంతో కళ్యాణమండపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అందుకు సహకరించిన దేవాదాయశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే మండపంలోని కొన్ని రాతి స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వీటి ఏర్పాటుకు సొంత నిధులు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఆలయం అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పనులకు సొంత నిధులు కేటాయించేందుకు సిద్దంగా వున్నామని ఆయన స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# రైల్వే గేటును ఢీ కొని వ్యక్తికి గాయాలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం వెంకటాంపల్లి వద్ద వున్న రైల్వేగేటును ఢీ కొన్న సంఘటనలో ఉప్పర శివరాజ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. బాధితున్ని 108లో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో గాయపడిన శివరాజ్

# నేడు ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసు కోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసిం హస్వామి ఆలయ ంలో గురువారం స్వాతినక్షత్రం పూజ లు ఘనంగా నిర్వహించ న్నారు. స్వామి వారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు ఇంద్రస్వామి స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమం జనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చానసేవ, మహా నివేదన శాత్తుమొర్రై, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం, ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు, ఆలయ నిర్వాహకులు తెలియచేశారు.



శ్రీలక్ష్మీనరసింహస్వామి

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జె.సి ఉమారెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని బెరయ క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలో బుధవారం జరిగిన క్రిస్మిస్ వేడుకల్లో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సతీమణి జె.సి ఉమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా చర్చికి వచ్చిన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకల్లో వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, క్రైస్తవులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న జె.సి ఉమారెడ్డి

# పెద్దవడుగూరులో క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ విశిష్టతను తెలియచేస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఐఎన్ఇసి చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఫాస్టర్ దేవిడ్ క్రీస్తు జన్మదినం గురించి, క్రీస్తుబోధనల గురించి వివరించారు. మానవ సేవయే మాధవ సేవగా ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని ఏసుక్రీస్తు బోధించారని, ఈ లోకంలో ఎదుటి వ్యక్తులకు సాయపడుతూ, సక్రమమార్గంలో నడుచుకో వాలని ఆయన తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

# టీచర్లకు 40 శాతం జెఎల్ ప్రమోషన్లు పునరుద్దరించాలి - అపాస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

టీచర్లకు 40 శాతం జెఎల్ ప్రమోషన్లు పునరుద్దరించాలని అపాస్ నేతలు బుధవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో 302 జీవో ప్రకారం ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఇంటర్మీడియెట్ బోధించేందుకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్న తులు ఇచ్చేవారని, తర్వాత 223 జీవో ద్వారా జూనియర్ లెక్చరర్ ప్రమోషన్లు లేకుండా చేశారని, 10 శాతం నాన్ టీచింగ్ సిబ్బందికి జెఎల్స్‌గా ప్రమోషన్లను ఇస్తున్నప్పుడు, ఎన్సీటిఈ ప్రకారం బిఎడ్ అర్హత లేని కాంట్రాక్టు టీచర్లకు అవకాశం ఇస్తున్నప్పుడు అత్యంత బోధన అనుభవం కలిగిన వారికి జెఎల్స్‌గా ఎందుకు ఇవ్వరని, వెంటనే గతంలో ఉన్నట్లుగా 40 శాతం టీచర్లకు జెఎల్స్‌గా ప్రమోషన్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్దన్ జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అపాస్ నేతలు

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



: క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు అయిన టువంటి ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు పాఠశాల ప్రిన్సిపాల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మేరీ మాత, ఫాదర్ జోసెఫ్, శాంతాక్లాస్, ఏంజెల, గొర్రెల కాపరులు మొదలగు వేషధారణలో వచ్చి అలరి ంచారు. యేసు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పై కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు చదువులు మాత్రమే కాక ండా భిన్నత్వంలో ఏకత్వం తెలిపి అన్ని మతాల పండుగల వాటి యొక్క విశిష్టతను తెలుపుతున్నందుకు పాఠశాల యాజమాన్యంకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐ శివగంగాధర్‌రెడ్డిని సన్మానించిన ఎన్‌సిసి మిత్రులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డిని బుధవారం 2002-05 బ్యాచ్ ఎన్‌సిసి మిత్రులు ఘనంగా సన్మానించారు. వారు వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో స్థిరపడి 19 సంవత్సరాల తరువాత కలిసి వారి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. సిఐ శివగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ తన మిత్రులు వివిధ రాష్ట్రాల్లో స్థిరపడి ఈ రోజు అందరూ తాడిపత్రికి వచ్చి నన్ను కలవడం చాలా సంతోషంగా వుందన్నారు. మిత్రులు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారో వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సిసి మిత్రులు రమేష్‌నాయక్ మాట్లాడుతూ స్నేహం గురించి వివిధ సందర్భాల్లో జరిగిన పాత విషయాలను గుర్తు చేసుకున్నారు. అలాగే సైకాలజిస్ట్ డాక్టర్ పెద్దిగారి లక్ష్మన్న మాట్లాడుతూ మిత్రులు అందరూ కలిసి వారి ఆలోచనలు, భావాలను పంచుకోవడం వల్ల వారిలో వున్న మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చన్నారు. జావీద్ మాట్లాడుతూ స్నేహం యొక్క గొప్పతనం, స్నేహం యొక్క లాభాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘుబాబు, డోన్ మహేష్, రసూల్, ఆర్.మహేష్, జాకీర్, మనోహర్, రామకృష్ణ, షేక్‌షావలి, రంగస్వామి, మహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



సిఐ శివగంగాధర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు

ముదిగుబ్బ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణయాదవ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన నివాళులు అర్పిస్తూ భారతదేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు ఓబిరెడ్డి, పాతూరు నాగభూషణ, రామాచారి, పొడరాళ్లపల్లి సర్పంచు నాగభూషణ, పసుపులేటి వెంకటేష్, ఫణీంద్ర, ప్రసాద్, ఇందుకూరు బాబు, మాలపాటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న బిజెపి నాయకులు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## -సిఎస్ఐ చర్చి అభివృద్ధికి రూ.10 లక్షలు ప్రకటించిన జె.సి

తాడిపత్రిటౌన్,, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం సుంకులమ్మపాలెంలోని సిఎస్ఐ చర్చిలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఐ చర్చిలో జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం తనవంతుగా 10 లక్షల రూపాయలను అందచేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం చర్చికి వచ్చిన క్రైస్తవులకు క్రిస్మిస్ శుభాకాంక్షలు తెలియచేశారు. చర్చి అభివృద్ధి కోసం జె.సి ప్రభాకర్‌రెడ్డి 10 లక్షల రూపాయలు ప్రకటించడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బింగి ప్రభాకర్, కౌన్సిలర్ విజయ్‌కుమార్, పావురాల శీనయ్య, వారాధి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# గృహ ప్రవేశానికి హాజరైన టిడిపి యువతనే మురళీమోహన్‌రెడ్డి

పామిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

టిడిపి యువనేత మురళీమో హన్‌రెడ్డి తన సమీప బందువు అయి నటువంటి యాడికి గ్రామం లో బుధవారం జరిగిన ఉమ్మడి రామాంజులురెడ్డి గృహ ప్రవేశా నికి హాజరయ్యారు. టిడిపి యువ నేత మురళీమోహన్‌రెడ్డి తన మిత్ర బృందం కుమ్మెత మహేశ్వ ర్‌రెడ్డి, చప్పిడి నాగేశ్వర్‌రెడ్డి, చప్పిడి తారానాథ్‌రెడ్డితో కలిసి అక్కడున్న బందుగణాన్ని ఆప్యాయంగా పలుకరి స్తూ బిజీబిజీగా గడుపుతూ ఉమ్మడి రామాంజులురెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా వుండగా అనంతపురం, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి సతీమణి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ సింహం నారాయణరెడ్డి, మద్దిలేటిరెడ్డి, నాగాంజనేయరెడ్డి ఇతర పార్టీల ప్రముఖులు ఉమ్మడి రామాంజులరెడ్డి గృహ ప్రవేశానికి హాజరయ్యారు.



ఉమ్మడి రామాంజులురెడ్డితో టిడిపి యువనేత మురళీమోహన్‌రెడ్డి.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామం లోని లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాయలచెరువు గ్రామానికి చెందిన శ్రీధర్‌బా బు కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి తెలిపారు. ప్రతి ఏడాది క్రిస్మిస్ పర్వదినాన్ని పురస్కరి ంచుకుని కీర్తిశేషులు ఉపాధ్యా యులు సత్యాబాబు కుటుంబ సభ్యులు తమ ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌బాబు కుటుం బసభ్యులతో పాటు వృద్ధులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

CHANGE OF NAME

I,POLE LAKSHMI DEVAMMA (OLD NAME) W/O SANE PREMASEKHAR REDDY, H.NO-5-5, SANEVARI PALLI, NALLAMADA-515501 ,S.S-DT,A.P CHANGING MY NAME FROM POLE LAKSHMI DEVAMMA (OLD NAME) TO SANE LAKSHMI DEVI (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS SANE LAKSHMI DEVI (NEW NAME) FOR ALL PURPOSES

# కంబదూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

కంబదూరులోని సీ అండ్ ఐజి మిషన్‌చర్చ్‌లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంత కుమునుపు ఎమ్మెల్యేకు చర్చి పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు.



ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ.. క్రైస్తవుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొ న్నారు. స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమ ణులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చిలోని పలు సమ స్యలను చర్చి పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా చర్చి అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం చర్చి ఫాదర్ జేమ్స్ వ్యాఖ్య సందే శాన్ని అందిస్తూ పాపులను రక్షించడానికి క్రీస్తు యేసు ఈ లోకానికి వచ్చాడని భక్తులకు వివరించారు. క్రిస్మస్ పండుగ యొక్క ప్రముఖ్యతను కూడా ఆయన వివరించారు. క్రీస్తు జన్మదిన సందర్భ ంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపిపి లక్ష్మి నారాయణ, మండల కన్వీనర్ శివన్న, దండా వెంకటేషులు, మాజీ సర్పంచు శ్రీరాములు, తలారి ఎరిస్వామి, ఆవుల తిప్పేస్వామి, లింగా సురేంద్ర, చర్చి పెద్దలు సెక్రెటరీ దినకర్ జాయింట్ సెక్రె టరీ ప్రభు దాస్, ట్రెజరర్ జాన్ మనోహార్, జాయింట్ ట్రెజరర్ పాల్, డికెన్ బోర్డ్ సభ్యులు విజయ్‌కుమార్, జాకోబ్ జకర్య, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కాలభైరవ స్వామి గ్రామోత్సవం

## - ఉరుసులు శబ్దాలు.. గురవయ్యల నృత్యాలతో పులకించిన పుర వీధులు

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం పట్టణంలో శ్రీ కాలభైరవ స్వామి గ్రామోత్స వం అత్యంత వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మి చక్రవర్తి థియే టర్ ఎదురుగా ఉన్న స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శ్రీ మహాకాల భైరవాష్టమి వేడుకలు అత్య ంత వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు వేడుకగా సాగారు. సాక్షాత్తు పరమ శివుని అప రాంశగా భావించే కాలభైరవుడు ఉద్భవించిన రోజున మహాభైర వాష్టమిని ఆలయ నిర్వహకులు గత కొన్నేళ్లుగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేది తెల్లవారు జామున ప్రారంభమైన వేడుకలు ఈ నెల 25 వరకు వేడుకలు జరిగాయి. మహా కాలభైరవాష్టమికి భైరవుడు రుద్రభైరవ అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. శునక వాహనంపై పుర్రెల హారా లతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేం దుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. పూజారి ధనుంజయ ఆచారి స్వామివారికి రుద్రభైరవ అలంకారం చేయడం తోపాటు మద్యం, గారె లు, ఇతర తినుబండా రులను నైవేద్యంగా సమర్పిం చారు.



కాలభైరవస్వామి మూలవిరాట్





స్వామివారి ముందు నృత్యాలు చేస్తున్న దృశ్యాలు

స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటిపూట దర్శనం నిలిపేశారు. సాయంత్రం సూర్యాస్తమయం తరువాత స్వామి భీకరుడై దర్శన మిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలోస్వామి వారి దర్శనం ఉంటుం దని పూజారి ధనుంజయ ఆచారి తెలిపారు. స్వామి వారి గ్రామోత్స వం కన్నుల పండువగా సాగింది. కాలభైరవ ఉత్స వ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. రథం ముందు ఉరుముల వారు, గురవయ్యలు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. ధర్మవరం పుర వీధుల్లో కాలభైరవున్ని కీర్తిస్తూ, వారు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. మూడు రోజులపాటు సాగిన వేడుకలు బుధవారంతో ముగిసాయి.

# పప్పుశెనగ పంటలో విస్తరిస్తున్న విల్ట్ తెగులు..!

## - వివిధ గ్రామాల్లో పంట పసుపు పచ్చగా మారి వాడిపోతున్న వైనం - కోత దశలో తెగులు విస్తరిస్తుండటంతో దిగుబడిపై పడనున్న ప్రభావం - విత్తన శుద్ధి చేయకపోవడం, సంవత్సరాలుగా ఒకే పంట సాగే కారణం

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

విల్ట్ (ఎండు తెగులు) తెగులు పప్పుశెనగ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని వివిధ గ్రామాల్లో కోత దశలోవున్న పంటలో తెగులు వేగంగా విస్తరిస్తోంది. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎకరానికి 20వేల రూపాయలకు పైగా పెటుబడి పెట్టి పంటను సాగు చేశామని ఇప్పుడు ఈ తెగులు కారణంగా దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా నష్టపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...

రబీ పంట కాలంలో వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో 43,900 ఎకరాల్లో పప్పుశెనగ పంట సాగుకాగా అందులో విడపనకల్లు మండలంలో 8,710 ఎకరాల్లో, గుంతకల్లు మండలంలో 900 ఎకరాల్లో, ఉరవకొండ మండలంలో 20,400 ఎకరాల్లో, విడపనకల్లు మండలంలో 13,890 ఎకరాల్లో పంట సాగైంది. ప్రస్తుతం పంట పరిస్థితి ఆశాజకంగా ఉండి ఎకరాకు 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు సంతోష పడుతున్న క్రమంలో విల్ట్ (ఎండు తెగులు) తెగులు వేగంగా విస్తరిస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తెగులు కారణంగా పంట దిగుబడి గణనీ యంగా తగ్గి 3 నుంచి 4 క్వింటాళ్లకు తగ్గిపోతుందని భయపడుతు న్నారు. అదే జరిగితే ఆరుగాలం శ్రమ పెట్టుబడులకే సరిపోతుందని రైతులు చెబుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించి తెగులు నుండి పంటను కాపాడుకోవడానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు తెగులు నివారణ మందులను రాయితీతో అందించాలని కోరుతున్నారు.



ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాంతంలో విల్ట్ తెగులు సోకిన పప్పుశెనగ పంట

**విత్తు సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడంతోనే తెగులు :**

పప్పుశెనగ పంట పెట్టే సమ యంలో ట్రైకోడెర్మా విరిడి మం దుతో విత్తనశుద్ధి చేసుకోక పోవ డం, వరుసగా ప్రతి ఏడాది ఒకే పంటను సాగు చేస్తుండటం తో భూమిలో శిలీంద్రం వృద్ధి చెందడం విల్ట్ తెగులుకు కారణమవుతోందని వ్యవ సాయశాఖ ఉరవకొండ ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్ తెలిపారు. వారు 'ప్రభా తవార్త'తో మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో విల్ట్ తెగులు కనిపిస్తోందని నివా రణ కోసం కాంటాఫ్ ప్లస్ (హెక్సా కొనజోల్) 2 ఎంఎల్ మందును లేదా కవచ్ (క్లోరొంతనిల్) 2 ఎంఎల్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలని తద్వారా తెలుగు ఉద్ధృతిని నివారించవచ్చని సూచిం చారు.

# మరణాన్ని సైతం జయించిన లోకరక్షకుడు యేసుక్రీస్తు

## క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ రెవెరెండ్ విశ్వమోహన్ - యేసుక్రీస్తును స్తుతిస్తూ చర్చీల్లో ప్రార్థనలు

పామిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పాపుల పరిరక్షణ కోసం మరణాన్ని సైతం జయించి తిరిగి జన్మించిన లోకరక్షకుడు యేసుక్రీస్తు అని పాస్టర్ రెవెరెండ్ విశ్వమోహన్ పేర్కొన్నారు. యేస క్రీస్తు పుట్టుకను స్మరించు కుం టూ బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ముస్తాబైన చర్చీల్లో వేకువజాము నుండే ప్రభువును కీర్తిస్తూ భక్తిగీతాలను అలపిస్తూ ప్రార్థణలు చేశారు. క్రైస్తవులంతా ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకోవటంతో చర్చీలన్నీ కిటకిట లాడాయి. ఈసందర్భంగా పాస్టర్ రెవెరెండ్ విశ్వమోహన్ మాట్లాడుతూ మానవాళి పాప పరిహారానికే యేసుక్రీస్తు లోకానికి వచ్చాడన్నారు. పాపులను రక్షించటానికి శిలువ వేయబడి మరణించిన మూడు రోజులకు తిరిగి లేచిన ఘనత యేసుక్రీస్తుదని ఆయనకు మరణం లేదని పరిశుద్ధాత్మ ద్వార లోకంలో మార్పును తీసుకురావటానికి బోధనలు చేశారని తెలిపారు. లోకానికి రక్షించటానికి మరణాన్ని సైతం జయించి తిరిగి జన్మించిన యేసుక్రీస్తును మనందరం స్తుతిస్తూ ఆరాధిస్తూ ఆయన యందు విశ్వాసాన్ని ఉంచాలని హితబోధ చేశారు. అనంతరం క్రిస్మస్ విశిష్టతను వివరిస్తూ క్రిస్మస్ శుభదినాన ప్రజలంతా సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు.



క్రిస్మస్ విశిష్టతను వివరిస్తున్న పాస్టర్ రెవెరెండ్ విశ్వమోహన్



.ప్రభువును కీర్తిస్తూ భక్తిగీతాలను ఆలపిస్తున్న చిన్నారు

# తక్షణం 12వ వేతన కమిషన్ నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలి

## - ఎపిటిఎఫ్ 1938 నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా సబ్ కమిటీ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర శి ఆర్.శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కె.కులశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీలో ఖాళీగా ఉన్న స్థానాల్లో జిల్లా కార్య దర్శిగా నగర శాఖ నుంచి అశోక్ నాయక్‌ని, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా తిరుపాల్‌నాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్స రాలుగా ఉపాధ్యా యులకు బకాయి పడ్డ ఆర్థిక బకాయిలతోపాటు విద్యారంగ సమస్యలను తక్షణం పరిష్కరించాలని, ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందించే క్రమంలో ఉపాధ్యా సంఘాల అభిప్రాయాలు సూచనలు కచ్చితంగా తీసుకొని వాటికి అనుగుణంగానే డ్రాఫ్ట్ రూపొందించి సంఘాల అభిప్రాయంతోనే బదిలీల జీవో రూపొం దించాలని డిమాండ్ చేశారు. అరంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్, రాష్ట్ర టుపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్రకార్యదర్శి మహ్మద్ రఫీ, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజినేయులునాయక్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఐపియు జాతీయ కౌన్సిలర్ సత్య ప్రసాద్, జిల్లా ఉపాధ్యాయులు వజీర్ బాషా, సాయినాథ్‌రెడ్డి, అశోక్‌నాయక్, తిరుపాల్‌నాయక్, జయరాం నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నేతలు

# పెంచిన విద్యుత్ చార్జీలపై గోడపత్రికలను విడుదల చేసిన మండల వైసీపీ నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కదిరి వైసిపి ఇన్‌చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీకున పెంచిన విద్యుత్ చార్జీలపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన చేయుటకు బుధవారం నల్లచెరువు మండల వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు దశరథ రామయ్య నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఆరు నెలల వచ్చిన తర్వాత రూ.15.500కోట్లు విద్యుత్ చార్జీలపై ప్రజలపై భారం వేయడం తగదని, అధికారం రాకముందు చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి నేడు ప్రజలపై భాధుడే బాధుడు వేస్తున్నాడని, గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు కోతలు ఎలాంటి అంతరాయం కలగకుండా ఇచ్చిన మాట తప్పకుండా ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ నెరవేర్చిన ఘనత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలే కూటమి ప్రభుత్వా నికి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలపై మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, ఎస్వీ మౌలాలి, ఎంపిటిసి బాస్కర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి భర్త రామాం జినేయులు, నవాజ్, మురళి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ చార్జీల పై వైకాపా పోరుబాట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మండల వైసీపీ నాయకులు.

# వడ్డే వెంకటేషులును సత్కరించిన మేదర, మైనార్టీ సంఘ నేతలు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కుంచపు వెంకటేషులు ఇటీవల ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆ సంఘం కార్యాలయంలో మేదర సంఘం, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేషులుకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వడ్డెర్ల కోసం అహర్నిశలు కృషి చేస్తూ, అందర్నీ కలుపుకొని, సేవా భావంతో ఆపదలో ఆదుకునే వ్యక్తి అని తెలిపారు. వడ్డెర్ల సమస్యలపై కృషి చేయాలని తెలిపారు. అలాగే వడ్డెర్లకు కార్పోరేషన్ల ద్వారా వచ్చే నిధులను వడ్డెర్లకు అందేలా కృషి చేయాలని, కష్టపడి పని చేస్తున్న వడ్డెర్లను పార్టీ గుర్తించి నామినేటెడ్ పదవులను ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర, జి ల్లా సెక్రెటరీ తమ్మినేని శ్రీ వర్ధన్; టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున, తమ్మినేని రఘు, నాయకులు పురుషోత్తం, మంచాల చంద్ర ఎల్లప్ప, దస్తగిరి, గోవర్దన్ గౌడ్, మహేంద్ర, రాంబాబు, ఐఎంఎం రా ష్ట్ర అధ్యక్షులు మహబూబ్ బాషా, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు నిజాం, జాకీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.





వెంకటేషులును సత్కరిస్తున్న దృశ్యం

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి రథోత్సవం

## - పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్డీఓ సువర్ణ

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోనియం కొత్తపల్లి బండపై కొలువైన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి బ్రహ్మ రథోత్స వం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి ఆధ్వర్యంలో బుధ వారం అంగరంగ వైభవంగా జరిగింది. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ రథోత్స వంలో పాల్గొని శ్రీ మణికంఠునికి పట్టు వస్త్రా లు సమర్పించారు. ఈ సందర్భంగా పురస్కరించి అయ్యప్పసా ్వమి ఆల యాన్ని అయ్యప్ప మాలదారులు, భక్తులు రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. వేకువజామునే అయ్యప్పసా ్వమి మూలవిరాట్టుకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఉత్స వ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో తీసుకువెళ్లి రథంపై ఆశీనులు గావించారు. అయ్యప్పస్వాముల శరణుగోషలతో రథోత్స వం ప్రారంభమై పేటతుల్లి ఆడుతూ, భజనలు చేస్తూ వడ్డివారిపల్లి, వైఎస్సార్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, బస్టాండ్, పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లి అయ్యప్పస్వామి రథంపై వెళ్లి భక్తులకు దర్శనం ఇచ్చాడు. భక్తులు కాయ, కర్పూరం, పూలు, కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ అయ్యప్పస్వామికి పట్టవస్త్రాలు సమ రి ్పంచి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద విని యోగం కార్యక్రమంలో పాల్గొని సహపక్తి భోజనం తిన్నారు. దాదాపు 3500 మంది భక్తులు మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నట్లు గురుస్వామి తెలిపారు. అయ్యప్పసా ్వమి బ్రహ్మరథోత్స వం నిర్వహించడంతో మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలు అయ్యప్పనామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, మాజీ కో అప్షన్ నిజాం తదితరులు పాల్గొన్నారు.





రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆర్డీఓ

# రేపు మట్టిమట్టి పుస్తక పరిచయ సభ

అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

నేలను రైతన్న దున్ని నంత కాలం, మెతుకు మీద మనిషి బతికినంత కాలం, పొలం మీద కవిత్వం రాస్తామని ధీమాగా ప్రకటించిన ప్రముఖ రైతుకవి దర్భశయనం శ్రీనివాస సాచార్య వెలువరించిన మట్టిమట్టి వ్యవసాయ కవిత్వ సంపుటి పుస్తక పరిచయ సభ రేపు అనగా 27 డిసెంబర్ 2024 శుక్రవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ సెమినార్ హాలులో తెలుగు శాఖ సౌజన్యంతో ఉదయం 10:30 గంటలకు స్పందన అనంతకవుల వేదిక ఆధ్వర్యంలో జరుగుతుందని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖ ర్‌శాస్త్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ అధ్యక్షతన జరిగే ఈ సభలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, బండి నారా యణస్వామి గౌరవ అతిథులుగా పాల్గొంటారు. ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్ పుస్తకాన్ని విశ్లేషిస్తారు. అనంతరం వ్యవసాయ కవి తల పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరుగుతుంది. ఈ పుస్తక పరిచయ కార్యక్రమానికి సాహిత్యాభిమానులందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ స్పందన ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్‌శాస్త్రి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేడు శింగనమల ఆయకట్టుకు నీరు విడుదల

శింగనమల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగ రాయల చెరువు ఆయకట్టుకు నేడు నీరు విడుదల చేస్తున్నట్లు ఆయకట్టు సంఘం అధ్యక్షులు గార్లదిన్నె సత్యనారాయణ తెలిపారు. బుధవారం రైతులతో కలిసి తూము వద్ద గంగపూజ చేసి రైతుల సమక్షంలో తూములను కదిలించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. రైతులతో చర్చించి అందరి ఆమోదంతో నేడు ఉదయం 10 గంటలకు నాలుగు తూములు ఎత్తుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎరిస్వామి, డైరెక్టర్లు మెండం ఎరిస్వామి, చిన్న నాగముని, శంకర్‌నారాయణ, కాయల రమణ యాదవ్, మాసూల ప్రకాష్, ఎం.ఆదినారాయణ, మిట్టా పవన్, బెస్త శంకర్, కూరగాయల సత్తి, శివ, పాపన్న, వడ్డే సుంకన్న, బోయ నాగరాజు, ఫక్రుద్దీన్, బండమీదపల్లి నారాయణస్వామి, ముంతా వెంకటేష్, తిరుపాల్, రాజాబాబు, జడేజా, శంకర్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



చిన్న కాలువ తూము వద్ద ఆయకట్టు రైతులు

# శ్రీలక్ష్మీనారాయణస్వామిని దర్శించుకుని జిల్లా జడ్జి శ్రీనివాస్



జడ్జి దంపతులను సత్కరిస్తున్న అర్చకులు

గుంతకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామిని జిల్లా సెషన్ కోర్టు జడ్జి శ్రీనివాస్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నందకిషోర్, చెన్నకేశవులు పూర్ణకుంభంతో జడ్జి దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారివస్త్రాలతో పాటు శాలువాతో వారిని సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. పాఠ శాల డ్రైవర్లు అయినటువంటి ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు పాఠశాల ప్రిన్సి పాల్ జి.లావణ్య రామ్, ఉపా ధ్యాయ బృందం పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మేరీ మాత, ఫాదర్ జోసెఫ్, శాంతాక్లాస్, ఏంజెల, గొర్రెల కాపరులు మొదలగు వేషధారణలో వచ్చి అలరి ంచారు. యేసు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పై కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు చదువులు మాత్రమే కాకుండా భిన్నత్వంలో ఏకత్వం తెలిపి అన్ని మతాల పండుగల వాటి యొక్క విశిష్టతను తెలుపుతున్నందుకు పాఠశాల యాజమాన్యంకి వారు కృతజ్ఞతలు తెలిపారు.




క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ఆధ్వర్యం లో పట్టణంలో ఉన్నటువంటి గిరిజన బాలికల కళ్శాశాల వసతి గృహంలో ఉన్నటువంటి విద్యా ర్థులకు దుప్పట్లు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మె ల్యే, స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ మెం బర్ కాపు రామ చంద్రారెడ్డి, రెడ్ క్రాస్‌సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, ట్రెజరర్ మల్లికార్జున, మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రవికాంత్ రమణ, ఎంసి మెంబర్స్ డా.జనార్ధన్‌రెడ్డి, ఆలంబన జనార్ధన్, హాస్టల్ వార్డెన్ గిరిజమ్మ పాల్గొన్నారు. అనంతరం అతిథులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలోరెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొని 50 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# వినియోగదారుల హక్కుల దినోత్సవం



వినియోగదారుల హక్కుల దినోత్సవం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల లో వాణిజ్య విభాగం వారు విని యోగదారుల హక్కుల దినోత్స వమును ఘన ంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ షఫీ మాట్లాడుతూ.. వినియోగదారుడు గమనించవల సిన అంశాలు వస్తు యొక్క నాణ్యత, వస్తువు యొక్క ధర ఇలాంటి విష యాలలో ఏమైనా లోటుపాటు జరిగినట్లైతే. వినియోగ దారుడు తనకు జరిగిన నష్టపరిహారాన్ని ఏ విధంగా రాబట్టుకోవాలి, చాలా కుప్లంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వాణిజ్య విభాగం వారు కొన్ని పోటీలు నిర్వహించారు. వారిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినారు. వాణిజశాఖ అధిపతి ఆదినారాయణ, వాణిజ్య అధ్యాపకులు ధనలక్ష్మి, గిరిజా కాలనీ మల్లికార్జునరావు, రామకృష్ణ రేఖారాణి పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

నగరంలో క్రీస్తు విశ్వాసుల సంఘంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ నతా నియల్ వాఖ్యోపదేశం చేశారు. క్రీస్తు జననం గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జహోషవ, పేతురు, శిభారాణి, జయపాల్, సల్మాన్, జాన్, జోయి ల్, ఎలీషా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



పాస్టర్ నతానియల్ వాఖ్యోపదేశం

# మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆత్మకూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .క్రిస్మస్ సందర్భంగా ప్రార్థన మందిరాలు ను సర్వాంగ సుందరంగా విద్యు ద్దీపాలతో అలంకరించారు. మం గళవారం రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.పి.యాలేరు గ్రా మంలో ఉన్న మేరిమాత చర్చిలో క్రైస్తవ మత గురువు ఫాదర్ భాస్కర్ లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలును వివరించారు.గ్రామ సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి కుల,మతాలకు అతీతంగా అందురూ సంతోషాలతో ఉండాలని ఏసుక్రీస్తును కోరుకున్నట్లు తెలియజే శారు. సాయంత్రం గ్రామ ప్రజలు మేరి మాత చర్చిలో కొవ్వొత్తులను వెలగించి తమ భక్తిని చాటారు.



మేరిమాత చర్చిలో కొవ్వొత్తులను వెలగిస్తున్న పిల్లలు